## డా. ఎన్. టి. ఆర్. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, విజయవాడ-520 008.

### వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ (అంధుల – Visually Handicapped) ప్రత్యేక నియామకం

### వివరణాత్మక ప్రకటన-(సంఖ్య- 1/2018)

రెఫరెన్సు నెం: 333/MII/18 తేది :29-03-2018.

ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగ (వికలాంగుల బ్యాక్ లాగ్ - అంధుల కేటగిరి– **Visually Handicapped**) పరిమిత నియామకపు కొరకు దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ధరఖాస్తులో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 12 ఏప్రిల్, 2018 సాయంత్రం 5 గం||లోగ అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. ధరఖాస్తును కులసచివులు, డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, విజయవాడ- **520 008** గారికి దాఖలు చేయవలెను.

| ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | పే స్కేల్ |
|---|---|---|---|
| ఆఫీస్ సబార్డినేట్ | 01 (ఒకటి) | అంధులు (Visually Handicapped) | ₹. 13000-40270 (RPS – 2015) |

**ఇతర వివరాలు :**

1. కనీస విద్యార్హత : 7 వ తరగతి ఉత్తీర్ణత పొందియుండాలి.
2. అమలులోవున్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తేది: 01-07-2017 నాటికి అభ్యర్థి కనీస వయస్సు 18 సం||లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయస్సు 52 సం||లు దాటి ఉండరాదు.
3. G.O.Ms.No:31, Women Development Child Welfare(DW) Department, తేది: 01-12-2009 ప్రకారం ఏర్పాటు చేయబడిన జిల్లా మెడికల్ బోర్డు/సదరం క్యాంపులో జారీ చేయబడిన కనీసం 40% వైకల్యముతో ధృవీకరణ పత్రం ధరఖాస్తుతో పాటు జతపరచాలి. అభ్యర్థుల మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగవైకల్యముకల అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించబడును.
4. అభ్యర్థులు తాము ధరఖాస్తుతోపాటు విద్యార్హతలు/పుట్టిన తేది/ఇతర అర్హతలు తెలుపు ధృవపత్రముల ప్రతులను మరియు ఎంప్లాయిమెంట్ కార్డ్ జిరాక్స్ ప్రతిని తప్పక జతపరచాలి. ధరఖాస్తులో ధరఖాస్తు దారుని ఫోన్ నెంబర్ తప్పక సూచించవలెను.
5. ధరఖాస్తుతో జతపరిచే ధృవ ప్రతులను గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ చేయించాలి లేని యెడల సదురు పత్రములు అంగీకరించబడవు.
6. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No:52, Labour Employment Training and Factories Dept, Dt:19-04-2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేదినాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధి కార్యాలయము నందు నమోదు చేసుకొని ఉండవలెను.
7. ధరఖాస్తుతో పాటు ఇటీవలి రెండు పాస్‌పోర్ట్ ఫొటోగ్రాఫ్ లను (passport size photos) జతపరచాలి. ఛాయాచిత్రము పైన ముందు భాగంలో ఇంకుపెన్‌తో అభ్యర్థి సంతకం చేయాలి. ఒకటి ధరఖాస్తుకు అతికించాలి మరొకటి పిన్ చేయాలి.

త్రిప్పిచూడుడు.....

8. 1 నుండి 7వ తరగతి వరకు పాఠశాల స్టడీ సర్టిఫికేట్స్ జతచేయాలి. పాఠశాలలో చదవని పక్షంలో ఆ ఏడు సంవత్సరాల కాలానికి సంబంధించి తత్సంభంద తహసిల్దారుచే పొందిన నివాస ధృవీకరణ పత్రము తప్పక జతచేయాలి.

9. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగమునకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో) తప్పక జతపరచవలెను. అలా జత చేయని పక్షములో ధరఖాస్తును తిరస్కరించబడును. ఆపై చదివిన విద్యార్హత ధృవపత్రాలు ఏవేని కూడ జతపరచవలెను.

10. ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్ధులు ఈ ప్రకటననుసరించి ధరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను లేని యెడల ధరఖాస్తు తిరస్కరించబడును.

11. అంధులు వారికొరకై నడపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివినచో వారియొక్క తల్లిదండ్రుల నివాస ప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు. అందుకు సంభందించి తల్లి దండ్రుల నివాస ధృవీకరణ (సంబంధిత తహసిల్దారుచే జారిచేయబడిన) పత్రము తప్పనిసరిగా జతచేయాలి.

12. ఈ ప్రకటన అంధుల (Visually Handicapped) కేటగిరికి సంబంధించిన నియామకానికి మాత్రమే కావున ఆ కేటగిరికి చెందిన అంగవైకల్యముకల అభ్యర్ధులు మాత్రమే ధరఖాస్తు చేయవలెను. ఇతర అంగవైకల్యము కలవారు ధరఖాస్తు చేసిన యెడల ధరఖాస్తు తిరస్కరించబడును.

13. <u>నియామక విధానం</u> : కనీస విద్యార్హత, అంగవైకల్యం, అభ్యర్ధుల వయస్సు తదితర విషయాలననుసరించి మెరిట్ నిర్ణయించబడును మరియు నియామకం పూర్తిగా మెరిట్ ప్రకారం జరుగును.

**పైన పేర్కొన్న ధృవపత్రాలు జతచేయని యెడల ధరఖాస్తులు తిరస్కరించబడును**

**ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి ఎటువంటి రుసుము వసూలు చేయబడదు**

14. అభ్యర్ధులు తమ అర్హతలను బట్టి ఉద్యోగమునకు ధరఖాస్తు చేయవలసి ఉంటుంది.

15. ఏ కారణము తెలుపకుండానే సదురు పోస్టు భర్తీ పక్రియ నిలుపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు కులసచివుల గారికి కలవు.

16. అసంపూర్తి ధరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

17. అభ్యర్ధి చిరునామాలో మార్పు ఉన్నగాని లేదా తపాలశాఖవారి ఆలస్యమునకుగాని శాఖాపరంగా ఎటువంటి బాధ్యత వహించబడదు.

18. పూర్తి ప్రకటన నిబంధనలు క్షుణ్ణంగా చదివి, జతచేయు పత్రములు, నమునా ధరఖాస్తు ఫారముకి జతచేసి పూర్తి చేసిన ధరఖాస్తు ఫారమును సీల్డ్ కవర్లో ఉంచి ఏ ఉద్యోగానికి ధరఖాస్తు చేస్తున్నారో కవర్ పై స్పష్టంగా వ్రాసి "The REGISTRAR, Dr. NTR UNIVERSITY OF HEALTH SCIENCES, VIJAYAWADA-520 008" పేరున రిజిస్టర్డ్/స్పీడ్ పోస్ట్ ద్వారా లేదా నేరుగా గాని పైన తెలిపిన సమయం, నిర్ణీత తేదీలోగా సమర్పించవలెను. నిర్ణీత తేది తర్వాత చేరిన ధరఖాస్తులు స్వీకరించబడవు.

19. వివరాల కొరకు విశ్వవిద్యాలయ ప్రజా సంబంధాల అధికారిని ఫోను నెంబరు 0866-2450569 నందు సంప్రదించగలరు.

కులసచివులు